

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 191 | పేజీలు 14 | వెల 4/- | బుధవారం 9 జూలై 2025




# నీరు మన జీవనాధారం

## రాష్ట్రానికి సీఎం చంద్రబాబు జలసందేశం

- నీటి విలువ తెలిసిన నాయకుడు కాబట్టే కృష్ణమ్మకు జలహారతి ఇచ్చా: సీఎం
- జూలై మొదటివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామం
- మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ రతనాలసీమగా మారాలి
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి వనరులను కలసికట్టుగా వినియోగించాలి
- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం
- భూగర్భ జలాలను పెంచుకుని భూమిని జలాశయంగా మార్చుకుందాం
- జలాశయాలన్నీ ఆధునిక దేవాలయాలే
- హామీలన్నీ అమలు... అభివృద్ధికి కులం, మతం అడ్డుకాదు
- కృష్ణమ్మకు అర్పణ, రైతులకు వరప్రదానం... శ్రీశైలం గేట్లు ఎత్తిన సీఎం
- నీటి వినియోగదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

"శ్రీశైలం తీరంలో నీటి ప్రవాహం నిండిన వేళ.. నిండిన ఆశలకూ, నూతన లక్ష్యాలకూ నాంది పలికిన రోజు అది. కృష్ణమ్మకు జలహారతి ఇవ్వడమంటే ప్రకృతికి కృతజ్ఞత మాత్రమే కాదు - భవిష్యత్తు పంటలకూ, రైతుల ఆశలకూ ఆరాధన. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల్లో వెలసిన ఆ హారతి, సీమ తలరాతను మార్చేందుకు మణిపూసగా మారుతోంది. 'జలాలే మన సంపద' అని ఆయన స్వయంగా పలికిన మాటలు, ఇప్పుడు అభివృద్ధి శంఖారావంగా మారుతున్నాయి."

*- సీఎం చంద్రబాబు నాయుడు*



>>>2లో..



# భూములిచ్చాం... భవిష్యత్తు నిర్మించండి


*- రాజధానిలో నిర్మాణాలపై కీలక సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు*

- భూములు పొందిన సంస్థలకు అనుమతుల్లో జాప్యం ఉండదు
- ప్రతి సంస్థ స్పష్టమైన టైమ్‌లైన్‌తో ముందుకు రావాలి
- అమరావతిని గ్రీన్, బ్లూ, జీరో ఎమిషన్ సిటీగా అభివృద్ధి చేస్తాం
- సింగిల్ విండో ద్వారా అనుమతులు
- జాప్యం జరిగితే నన్నే కలవండి
- భూములు మాత్రమే కాదు
- ఉపాధి, అభివృద్ధికి బాధ్యత కూడా మీదే
- ప్రణాళికలు ఉండాలి, కానీ పనులు, ఫలితాలే నిజమైన సంకేతం
- విస్తరణకు ముందుకొచ్చిన సంస్థలు
- అదనపు స్థలాలపై ప్రతిపాదనలు
- పూర్తి స్థాయి కార్పొరేట్ లుక్‌లో నిర్మాణాలు కావాలి సీఎం సూచన
- బహుళ రంగాల సంస్థలు, 948 ఎకరాల నిర్మాణ యజ్ఞం మొదలైంది

4

## విదేశీ వైద్యులు-హొంగార్డులకు న్యాయం చేయాలి

- సీఎం దృష్టికి కీలక సమస్యలపై సీపీఐ రామకృష్ణ వినతి



- సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన సీపీఐ నేత కె. రామకృష్ణ
- హొంగార్డుల వేతన పెంపు, పోలీసు భర్తీల్లో రాయితీలు కోరుతూ వినతి
- విదేశాల్లో వైద్య విద్య చదివిన ఏపీ విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ ఇవ్వాలి
- ఇతర రాష్ట్రాలు సడలించిన నిబంధనలు ఏపీలో ఎందుకు అమలుకావు?
- పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం: సీఎం

6

# విశాఖ @ వేగం

## రూ.1500 కోట్లు, 35 వేల ఉద్యోగాలు

- సత్వ గ్రూప్‌తో కీలక చర్చ!
- ప్రీ-బిల్ట్ ఇన్‌ఫ్రా కోసం ఏపీ పిలుపు
- రూ.1500 కోట్ల పెట్టుబడితో 'వాంటేజ్' క్యాంపస్ ప్రకటన
- 30 ఎకరాల్లో గ్రేడ్ ఏ ఆఫీసులు, ప్రీమియం నివాసాలు, అర్బన్ హబ్
- 25,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు.. గేమ్ చేంజర్ ప్రాజెక్ట్
- విశాఖకు ఒకేరోజు రెండు గ్లోబల్ కంపెనీలు సిద్ధం.. అరుదైన ఘట్టం
- ప్లగ్ అండ్ ప్లే మోడల్‌కు మద్దతుగా లోకేష్ సమర్థవంతమైన చర్చలు
- ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలే విజయానికి మూలం: సత్వా ఎండి ప్రశంస
- 1986 నుంచి 142 ప్రాజెక్టుల అనుభవం
- విశాఖలో సత్వా కీలక అడుగు
- విశాఖకు వరాల జలధి: ఒక్కరోజే రెండు గ్లోబల్ సంస్థలు - 35 వేల ఉద్యోగాలు
- అధునాతన టెక్ హబ్‌గా విశాఖ ఎదుగుదలకి ఇది కొత్త మైల్‌స్టోన్
- బెంగళూరు పర్యటనలో మంత్రి లోకేష్ దూసుకెళ్లిన డిప్లొమాటిక్ దూకుడు!

- లోపలి పేజీలో...


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి




Contact Us 99490 93032

యెల్లో సింగం ప్రింట్ మీడియా

# నీరు మన జీవనాధారం

## - రాష్ట్రానికి సీఎం చంద్రబాబు జలసందేశం



- నీటి విలువ తెలిసిన నాయకుడు కాబట్టే కృష్ణమ్మకు జలహారతి ఇచ్చా: సీఎం
- జూలై మొదటివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామం
- మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ రతనాలసీమగా మారాలి
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి వనరులను కలసికట్టుగా వినియోగించాలి
- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం
- భూగర్భ జలాలను పెంచుకుని భూమిని జలాశయంగా మార్చుకుందాం
- జలాశయాలన్నీ ఆధునిక దేవాలయాలే
- హామీలన్నీ అమలు... అభివృద్ధికి కులం, మతం అడ్డుకాదు
- కృష్ణమ్మకు అర్పణ, రైతులకు వరప్రదానం.. శ్రీశైలం గేట్లు ఎత్తిన సీఎం
- నీటి వినియోగదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు

**శ్రీశైలం, జూలై 8(ఎల్లో సింగం):**
'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

### నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది

'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

### మరో వారంలో జీడిపల్లికి నీళ్లు

'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

### పోలవరం వల్లే సీమకు నీళ్లు

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...

- తరువాయి 3లో..




## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# నీరు మన జీవనాధారం

## - రాష్ట్రానికి సీఎం చంద్రబాబు జలసందేశం



*2వ పేజీ తరువాయి..*

గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

**సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90 శాతం సబ్సీడీ అందిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

**ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది**

'ఎప్పుడూ లేని విధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తి వంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు.





**పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం**

'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార–పోలవరం, పోలవరం – బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీలు వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి.' అని పిలుపునిచ్చారు.

**ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం**

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాము. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని ప్రకటించారు.



**భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం**

'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని అన్నారు.

**ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు**

'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా.

పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు.. ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్దతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.



# భూములిచ్చాం... భవిష్యత్తు నిర్మించండి

## రాజధానిలో నిర్మాణాలపై కీలక సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు

- భూములు పొందిన సంస్థలకు అనుమతుల్లో జాప్యం ఉండదు
- ప్రతి సంస్థ స్పష్టమైన టైమ్‌లైన్‌తో ముందుకు రావాలి
- అమరావతిని గ్రీన్, బ్లూ, జీరో ఎమిషన్ సిటీగా అభివృద్ధి చేస్తాం
- సింగిల్ విండో ద్వారా అనుమతులు
- జాప్యం జరిగితే నన్నే కలవండి
- భూములు మాత్రమే కాదు
- ఉపాధి, అభివృద్ధికి బాధ్యత కూడా మీదే
- ప్రణాళికలు ఉండాలి, కానీ పనులు, ఫలితాలే నిజమైన సంకేతం
- విస్తరణకు ముందుకొచ్చిన సంస్థలు
- అదనపు స్థలాలపై ప్రతిపాదనలు
- పూర్తి స్థాయి కార్పొరేట్ లుక్‌లో నిర్మాణాలు కావాలి సీఎం సూచన
- బహుళ రంగాల సంస్థలు, 948 ఎకరాల నిర్మాణ యజ్ఞం మొదలైంది

**అమరావతి, జూలై 8(ఎల్లో సింగం):** రాజధానిలో భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశించిన సమయానికే తమ నిర్మాణాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సీఆర్డీఏ పరిధిలో భూములు కేటాయించిన వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రయివేట్ కార్పొరేట్ సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో నిర్మాణ ప్రగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. భూములు కేటాయించిన సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ తరహా సమావేశం తొలిసారి నిర్వహించారు. భూములు తీసుకున్న 61 సంస్థలకు చెందిన ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. భూములు కేటాయించిన సంస్థల ప్రతినిధులు కొందరు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధులు ఎప్పటిలోగా తమ నిర్మాణాలను పూర్తి చేస్తారనే అంశంతో పాటు... నిర్మాణాలకు సంబంధించి వారి వద్ద ఉన్న ప్రణాళికలపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు.



### అమరావతి అభివృద్ధిలో మీరూ భాగస్వాములే

“భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ.. “అమరావతి నగరాన్ని ప్రత్యేక ప్రాంతంగా.. ప్రణాళికాబద్దంగా తీర్చిదిద్దుతున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతి నిర్మాణం జరుగుతోంది. ఇది రోటీన్ సిటీలా ఉండదు. హై ఎండ్ టెక్నాలజీ అందుబాటులో ఉండేలా నగరాన్ని అభివృద్ధి చేయనున్నాం. ఏఐ క్వాంటమ్ వ్యాలీ వంటి వాటితో అమరావతి భవిష్యత్ నగరంగా మారుతుంది. దీనికోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న సంస్థలు కూడా భాగస్వాములే. ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థలు.. కంపెనీలు ఇక్కడికి రాబోతున్నాయి. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న మీకు ఇప్పుడు చాలా అంశాలు కలిసి వస్తాయి. గ్రీన్, బ్లూ సిటీగా అమరావతిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జీరో ఎమిషన్ సిటీగా అమరావతి ఉండబోతోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు రాజధానిలో పెద్ద పీట వేస్తాం” అని చంద్రబాబు ప్రకటించారు.

### చెప్పడమే కాదు.. నిర్మాణాలు పూర్తి చేసి చూపాలి

భూములు తీసుకున్న ప్రాంతాల్లో ఆయా సంస్థలు ఎప్పటినుంచి తమ పనులు ప్రారంభించనున్నాయో అనే అంశంపై ఆయా కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడారు. ఎప్పటిలోగా నిర్మాణాలు ప్రారంభిస్తారు.. ఎప్పటిలోగా భవనాలు పూర్తి అవుతాయనే అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా రాజధానిలో భూములు తీసుకున్న సంస్థల ప్రతినిధులకు చంద్రబాబు కొన్ని సూచనలు చేశారు. “భూములు తీసుకున్న వారు... చెప్పిన విధంగా నిర్మాణాలు మొదలు పెట్టాలి. చెప్పిన విధంగా నిర్మాణాలు పూర్తి చేయాలి. ఇప్పుడు భూములు తీసుకున్న వారు తమ పూర్తిస్థాయి నిర్మాణాలను రెండున్నరేళ్లు.. మూడేళ్లల్లో పూర్తి చేయాలి. నిర్దేశించిన లక్ష్యానికి మించి ఒక్క రోజు కూడా జాప్యం కాకూడదు. నిర్మాణాల విషయంలో మీకు ఎలాంటి అనుమతులు కావాలన్నా.. జాప్యం లేకుండా ప్రభుత్వం వైపునుంచి పూర్తి సహకారం అందిస్తాం. సింగిల్ విండో సిస్టం ద్వారా పర్మిషన్లు ఇస్తాం. అధికారుల వైపు నుంచి ఏమైనా ఆలస్యం జరిగితే నేరుగా నన్ను వచ్చి కలవొచ్చు. మీరు కట్టబోయే నిర్మాణాలు కూడా రోటీన్ పద్ధతిలో కాకుండా.. ప్రపంచస్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండేలా మాస్టర్ ప్లాన్లు రూపొందించుకోవాలని కోరుతున్నా. మీరు చేపట్టబోయే నిర్మాణాలతో అమరావతి శోభ మరింతగా పెరగాలి. ప్రతి నిర్మాణమూ కార్పొరేట్ లుక్ ఉండాలని చంద్రబాబు సూచించారు. భూములు తీసుకున్న సంస్థలు అమరావతి నుంచి కార్యకలాపాలు మొదలు పెట్టడంతోపాటు.. ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలి. ప్రస్తుతం భూములు తీసుకున్న వారిలో ఆర్బీఐ, హడ్కోవంటి సంస్థలతో పాటు.. వివిధ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఫిన్ టెక్ వంటి సంస్థలతోపాటు.. వివిధ ఆర్థిక కార్యాకలాపాలు నిర్వహించే సంస్థలకు కేంద్రంగా అమరావతిని ఏవిధంగా తీర్చిదిద్దాలనే అంశంపై మీ సలహాలు అవసరం” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### భూములిచ్చాం..ఉపాధి కల్పించండి.

ఈ సమావేశం సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రికి తమకు అదనంగా భూములను కేటాయించాలని కోరారు. ప్రధానంగా హోటళ్లకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ప్రస్తుతం కేటాయించిన భూములతోపాటు.. అదనంగా రెండునుంచి రెండున్నర ఎకరాల భూములను కేటాయించాలని అడిగారు. అలాగే పార్కింగ్ కోసమూ అదనపు భూములు కావాలని మరికొన్ని సంస్థలు కోరాయి. ఏపీ, తెలంగాణల్లోని తమ సిబ్బందికి శిక్షణనిచ్చే ట్రైనింగ్ సెంటర్ కోసం తమకు అదనంగా స్థలం కేటాయించాలని పోస్టల్ శాఖ ప్రతినిధులు సీఎంను కోరారు. అలాగే ఆయా సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత.. ఎంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనే అంశాన్ని పలువురు ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటిలోగా తాము నిర్మాణాలు చేపడతామన్న అంశాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు సీఎంకు తెలియచేశారు. తాము చేపట్టబోయే క్యాంపస్ నిర్మాణం ఎలా ఉండబోతోందనే అంశాన్ని బిట్స్ పిలానీ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. దీనిపై ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు.

### 72 సంస్థలు.. 948 ఎకరాలు

రాజధానిలో ఇప్పటి వరకు మొత్తంగా 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. వీటిలో ఇప్పటికే 61 సంస్థలకు 886.21 ఎకరాలు కేటాయిస్తే.. మరో 11 సంస్థలకు 61.50 ఎకరాలను కేటాయించారు. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ధార్మిక సంస్థలు, ఐటీ, టెక్ పార్కులకు చెందిన యాజమాన్యాలున్నాయి. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని మూడు సంస్థలు చెప్పాయి. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థలు చెప్పాయి. ఇప్పటికే 10 సంస్థలు తమ నిర్మాణ పనులను ప్రారంభించాయి. మూడు సంస్థలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. సమావేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం

## - విశాఖలో జిసిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థతో ఎంఓయు

- 5 లక్షల ఉద్యోగాలు మా టార్గెట్
- ప్రపంచ స్థాయి కంపెనీలకు ప్రాధాన్యత, స్థానిక టాలెంట్‌కు అవకాశాలు
- ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ రాకతో లక్ష్యంలో 12% పురోగతి
- డేటా సిటీ, హైపర్ స్కేల్ క్లౌడ్, ఏఐ ల్యాబ్స్‌తో విశాఖకు భవిష్యత్ రూపం
- ఉద్యోగాలే లక్ష్యం కాదు... అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి: లోకేష్
- విశాఖను ప్రపంచ డిజిటల్ నాయకత్వానికి సిద్ధం చేస్తున్నాం
- మంత్రి లోకేష్ బెంగళూరు పర్యటన గ్రాండ్ సక్సెస్




**బెంగళూరు, జూలై 8(ఎల్లో సింగం):**
గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖపట్నంలో జీసీసీల కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఏఎన్ఎస్ఆర్ సంస్థ మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు ఏఎన్ఎస్ఆర్ మద్దతునిస్తుంది. ఏఎన్ఎస్ఆర్ సంస్థ సిఇఓ లలిత్ అహూజా మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుందన్నారు. విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు.

### 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యం: మంత్రి లోకేష్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే నాలుగేళ్లలో ఏపీలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఇందులో ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహానగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్‌గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారుచేయాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### జీసీసీలదే కీలకపాత్ర

మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీలదే కీలకపాత్ర, కొద్దినెలల్లోనే మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జీసీసీలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించాం. భారత్ లోని టాప్ – 100 ఐటి కంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా లక్ష్యం. కేవలం ప్రోత్సహకాలు అందించడమేగాక అందుకు తగ్గ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, క్లౌడ్, ఏఐ సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌ను బలోపేతం చేస్తూ టాలెంట్ పైప్ లైన్ కోసం పలు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### విశాఖపై ప్రపంచస్థాయి సంస్థల దృష్టి

విశాఖ నగరంపై ఇప్పటికే ప్రపంచస్థాయి సంస్థలు దృష్టి సారించాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారిగా అతిపెద్ద డేటా సెంటర్‌ను నిర్మించబోతోంది. భారతదేశంలోనే అతిపెద్ద డేటా సిటీని విశాఖలో అభివృద్ధి చేస్తున్నాం. ఇక్కడ హైపర్ స్కేల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు, ఏఐ ల్యాబ్ లు, ఎనలిటిక్ హబ్‌లు, కంప్యూటింగ్ క్లస్టర్లతో కలసి ఉంటాయి. విశాఖ నగరం ప్రపంచంలోనే డిజిటల్ లీడర్ షిప్‌కు సిద్ధం ఉందనడానికి ఇదొక సంకేతం. మేము కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా ఫలితాలపై శ్రద్ధ వహిస్తున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్ రాకతో ఐటీ, జీసీసీ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు సాధించాలన్న మా లక్ష్యంలో 12శాతం ఇప్పటికే నెరవేరింది. ఎమర్జింగ్ సిటీస్ ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా అమరావతి, తిరుపతి, అనంతపురం, కాకినాడ వంటి నగరాల్లో స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రర్ అభివృద్ధి చేస్తున్నాం. గ్లోబల్ సిటీ విశాఖకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ కోసం భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. విశాఖ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు మాతో కలసి పనిచేయండి. విశాఖలో నూతనాధ్యాయం కోసం మేం చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పునాది.. ప్రెస్టేజ్‌కు పెట్టుబడి అవకాశాలు

- బెంగళూరులో ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్‌ను కలిసిన మంత్రి లోకేష్
- అమరావతిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్న మంత్రి
- విశాఖ ఐటి హబ్‌గా మారుతోందన్న లోకేష్
- గూగుల్, టిసిఎస్ లాంటి దిగ్గజాలు ముందువరుసలో
- రియాల్టీ రంగంలో ఏపీకి వెనుకులేని అవకాశాలు
- 9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు రాష్ట్రం లక్ష్యం
- ప్రెస్టేజ్ కూడా భాగస్వామ్యం కావాలన్న పిలుపు

**బెంగళూరు, జూలై 8(ఎల్లో సింగం):**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూపు ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్ లతో మంగళవారం మంత్రి లోకేష్ బెంగుళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉందన్నారు. సుమారు రూ.65వేల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్‌గా మారుతోంది. రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయి. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వివిధ సంస్థలు రూ.9.5లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి. ప్లగ్ అండ్ ప్లే మోడల్ ప్రీ బిల్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

దేశంలో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కంపెనీల్లో ప్రెస్టేజ్ గ్రూప్ ఒకటి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, ముంబై, మంగళూరు, గోవా, ఢిల్లీ–ఎన్‌సీఆర్ సహా 13 ప్రధాన భారతీయ నగరాల్లో ప్రెస్టీజ్ గ్రూప్ బలమైన ఉనికిని కలిగి ఉంది. ఈ కంపెనీ సుమారు 180 మిలియన్ చదరపు అడుగుల అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని కవర్ చేస్తూ 350 కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. ప్రస్తుతం 56 ప్రాజెక్టులు భవిష్యత్ అభివృద్ధికి పైప్ లైన్‌లో ఉన్నాయి. భారతదేశంలో CRISIL DA 1+ రేటింగ్‌ను అందుకున్న ఏకైక రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థ ప్రెస్టేజ్. మంత్రి లోకేష్ వినతిపై ప్రెస్టేజ్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

# ఆరు నెలల్లో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ!



- ఆంధ్రప్రదేశ్‌ను టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే ప్రణాళికలు వేగవంతం
- జీసీసీ గ్లోబల్ లీడర్లతో మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మక రోడ్ షో
- అమరావతిలో క్వాంటమ్, ఏఐ క్లౌడ్ టెక్నాలజీ కేంద్రంగా మారే రోజు దగ్గరలోనే!
- ఇది పెట్టుబడులకి గోల్డెన్ టైమ్ - దేశంలో ఎక్కడిలేని ప్రోత్సాహకాలు
- టిసిఎస్, ఐబిఎం, ఎల్‌అండ్‌టితో కలిసి అమరావతి టెక్ విప్లవానికి సిద్ధమవుతోంది
- విశాఖను డేటా సిటీగా, అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్న ఏపీ
- సిలికాన్ వ్యాలీ తరహాలో భారతదేశంలో తొలిసారి
- చంద్రబాబు విజన్‌తో ఏపీ.. టెక్నాలజీకి తిరుగులేని గమ్యం
- బెంగళూరులో మాన్యత పార్క్ వేదికగా ప్రముఖ గ్లోబల్ కంపెనీలతో ఎపి రోడ్ షో

**బెంగళూరు, జూలై 8(ఎల్లో సింగం):**
ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఎపి ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. దేశంలో పేరెన్నిగన్న దిగ్గజ జిసిసి సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేష్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. టిసిఎస్, ఐబిఎం, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఎపి రాజధాని అమరావతిలో మరో ఆరునెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటి హబ్ గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఎపిలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ రోడ్ షోలో లోవ్స్ ఇండియా ఎండి అంకుర్ మిట్టల్, రోల్స్ రాయ్స్ వైస్ ప్రెసిడెంట్ హరిహరన్ గణేశన్, శాక్స్ గ్లోబల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మధు నటేశన్, జెసి పెన్నీ ఇండియా ఎండి కౌశిక్ దాస్, లులూ లెమన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మైసూర్, డెల్టా ఎయిర్ లైన్స్ డైరక్టర్ సైఫ్ అహమ్మద్ షరీఫ్, విక్టోరియా సీక్రెట్ వైస్ ప్రెసిడెంట్ వసుధారిణి శ్రీనివాసన్, నసుని ఇండియా సీనియర్ డైరక్టర్ పెద్దరెడ్డెప్ప, ఎఎన్ జె సిఎఫ్ఓ కవితా రమేష్, ఆస్ట్రల్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివానంద ఆర్. కోటేశ్వర్, జాగ్వర్ ల్యాండ్ రోవర్ సిఇఓ లలితా ఇంద్రకంటి, ఏపీ ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# విదేశీ వైద్యులు-హోంగార్డులకు న్యాయం చేయాలి

## సీఎం దృష్టికి కీలక సమస్యలు - సీపీఐ రామకృష్ణ వినతి పత్రాలు

- సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన సీపీఐ నేత కె. రామకృష్ణ
- హోంగార్డుల వేతన పెంపు, పోలీసు భర్తీల్లో రాయితీలు కోరుతూ వినతి
- విదేశాల్లో వైద్య విద్య చదివిన ఏపీ విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ ఇవ్వాలి
- ఇతర రాష్ట్రాలు సడలించిన నిబంధనలు ఏపీలో ఎందుకు అమలుకావు?
- పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం: సీఎం



**అమరావతి, జూలై 8(ఎల్లో సింగం)**:

హోంగార్డుల వేతనాల పెంపు, విదేశీ వైద్య విద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేర్వేరుగా వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన.. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. వైద్యవిద్యలో విదేశాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఏపీకి చెందిన విద్యార్థులకు ఏపీ వైద్య మండలి శాశ్వత రిజిస్ట్రేషన్ నిరాకరిస్తోందని.. ఈ నిబంధనను సవరించేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. వైద్య నిపుణుల కొరత ఉన్న ప్రస్తుత తరుణంలో ఏపీఎంసీ నిబంధనల్ని మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, యూపీలాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే నిబంధనల్ని సవరించారని చంద్రబాబు దృష్టికి తెచ్చారు. మరోవైపు రాష్ట్రంలో హోంగార్డుల వేతనాల పెంపు, పోలీసు సెలక్షన్లలో రాయితీలు కల్పించే అంశంపైనా నిర్ణయం తీసుకోవాలని రామకృష్ణ కోరారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 400మంది ఏపీ స్థానికత కలిగిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తున్నారని.. వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వేతనం పెంపుతోపాటు పోలీసు సెలక్షన్లలో నిబంధనలను సడలించి హోంగార్డులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

# విశాఖ @ వేగం: రూ.1500 కోట్లు, 35 వేల ఉద్యోగాలు

## ఒకే రోజు రెండు గ్లోబల్ డీల్స్ - సత్వ గ్రూప్‌తో కీలక చర్చ!

- ప్రీ-బిల్ట్ ఇన్‌ఫ్రా కోసం ఏపీ పిలుపు
- రూ.1500 కోట్ల పెట్టుబడితో 'వాంటేజ్' క్యాంపస్ ప్రకటన
- 30 ఎకరాల్లో గ్రేడ్ ఏ ఆఫీసులు, ప్రీమియం నివాసాలు, అర్బన్ హబ్
- 25,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు.. గేమ్ చేంజర్ ప్రాజెక్ట్
- విశాఖకు ఒకేరోజు రెండు గ్లోబల్ కంపెనీలు సిద్ధం.. అరుదైన ఘట్టం
- ప్లగ్ అండ్ ప్లే మోడల్‌కు మద్దతుగా లోకేష్ సమర్థవంతమైన చర్చలు
- ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలే విజయానికి మూలం: సత్వా ఎండి ప్రశంస
- 1986 నుంచి 142 ప్రాజెక్టుల అనుభవం
- విశాఖలో సత్వా కీలక అడుగు
- విశాఖకు వరాల జలధి: ఒక్కరోజే రెండు గ్లోబల్ సంస్థలు - 35 వేల ఉద్యోగాలు
- అధునాతన టెక్ హబ్‌గా విశాఖ ఎదుగుదలకి ఇది కొత్త మైల్‌స్టోన్
- బెంగళూరు పర్యటనలో మంత్రి లోకేష్ దూసుకెళ్లిన డిప్లొమాటిక్ దూకుడు!

**బెంగళూరు, జూలై 8(ఎల్లో సింగం)**:

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేష్ జరిపిన బెంగళూరు పర్యటన సూపర్ సక్సెస్ అయింది. ప్రముఖ రియాలిటీ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపిన కొద్ది గంటల్లోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. సత్వా గ్రూపు ఆధ్వర్యాన విశాఖ నగరంలో 30ఎకరాల విస్తీర్ణంలో సత్వా వాంటేజ్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్‌ను రూ.1500 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా 25వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదే విధంగా మంత్రి లోకేష్ బెంగుళూరు పర్యటనలోనే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో 10వేల ఉద్యోగాలు కల్పించే జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చుకుంది. మంత్రి నారా లోకేష్ చర్చల ద్వారా ఒకేరోజు విశాఖపట్నంలో 35వేల మందికి ఉద్యోగాలు కల్పించే రెండు భారీ ప్రాజెక్టులను రప్పించి రికార్డు సృష్టించారు.



రూ.1,500 కోట్ల ప్రణాళికాబద్ధమైన పెట్టుబడితో సత్వా గ్రూప్ విశాఖలో అభివృద్ధి చేసే ప్రాజెక్ట్.. గ్రేడ్ ఏ కార్యాలయ స్థలాలు, ప్రీమియం నివాస వసతులు, ఇంటిగ్రేటెడ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను కలిగి ఉంటుంది. వీటిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు. నివాస అపార్ట్‌మెంట్లతో పాటు, అత్యాధునిక వసతులతో కార్యాలయ భవనాలు, రిటైల్ అవుట్‌లెట్లు, వినోద కేంద్రాలు, రెస్టారెంట్లు ఉంటాయి. ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే, 25,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు, ఇది వైజాగ్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలుస్తుంది.

అంతకు ముందు బెంగళూరులో సత్వా గ్రూపు ఎండీ బిజయ్ అగర్వాల్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో జీసీసీలను ఆకర్షించడానికి ప్లగ్ అండ్ ప్లే మోడల్, ప్రీ-బిల్డ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది, పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. మంత్రి లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సత్వా గ్రూప్ కొద్ది గంటల్లోనే విశాఖలో ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక క్యాంపస్ అభివృద్ధికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది.

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ప్రెజెంటేషన్ తమకు ఎంతగానో ఆకట్టుకుందని ఆ ప్రకటనలో సత్వా గ్రూప్ తెలిపింది. మంత్రి లోకేష్ చురుకైన నాయకత్వం, పరిశ్రమలపై ఆయన దూరదృష్టి, మొక్కవోని నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపింది. ఏపీలో అమలు చేస్తున్న ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో అనుమతులు పెట్టుబడులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు.

1986లో ఏర్పాటైన సత్వ గ్రూప్.. రియల్ ఎస్టేట్ అభివృద్ధి, వాణిజ్య, నివాస, విద్య, డీ అండ్ బీ సొల్యూషన్స్, హాస్పిటాలిటీ, రిటైల్, కో-లివింగ్, కో-వర్కింగ్ అండ్ డేటా సెంటర్లతోపాటు జీసీసీ ఆర్గనైజేషన్ గ్రౌండింగ్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, క్లయింట్ మేనేజ్‌మెంట్‌లో పేరొందింది. దేశవ్యాప్తంగా ఎన్నో అత్యాధునిక ప్రాజెక్టులను చేపట్టింది. బెంగళూరులో ఆకాశహర్మ్యాల నిర్మాణంలో, అంతర్జాతీయ స్థాయి కార్యాలయాలు, కమ్యూనిటీల అభివృద్ధితో ఈ సంస్థ పాత్ర ఎనలేనది. సత్వ గ్రూప్‌కు నేడు దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి ఐటీ పార్కులు, వాణిజ్య కేంద్రాలు, నివాస టౌన్‌షిప్‌లు, హాస్పిటాలిటీ, ప్రధాన నగరాల్లో రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయి. దేశంలోని పలు నగరాల్లో ఇప్పటివరకు 142 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసిన డైనమిక్ రియల్ ఎస్టేట్ సమ్మేళనం సత్వ గ్రూప్. 80మిలియన్ చదరపు అడుగులకు పైగా ప్రణాళికలు, అభివృద్ధి దశలో ఉన్నాయి. కేవలం రియల్ ఎస్టేట్ రంగంలోనేగాక ఈ గ్రూప్ గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ చైన్ కలిగి ఉంది. సత్వా గ్రూపు విశాఖలో చేపట్టబోయే వాంటేజ్ ప్రాజెక్టులో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా గ్రేడ్ - ఏ ఆఫీసులు, ప్రీమియం రెసిడెన్షియల్ యూనిట్లు, స్టార్ అర్బన్ సదుపాయాలు ఏర్పాటుచేస్తారు. అధునాతన సాంకేతికతలతో దూసుకెళ్తున్న విశాఖ మహానగర అభివృద్ధిలో సత్వా క్యాంపస్ మైలురాయి కానుంది.

# వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ బాలాజీకి వినతిపత్రలు సమర్పించిన యూనియన్ నాయకులు

**ఘంటసాల :-జులై 8::ఎల్లో సింగం న్యూస్**

ఏపీ వెలుగు పథకంలో పని చేస్తున్న వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ వెలుగు వీఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి నాని, టి.సాయి నాగలక్ష్మి ఆధ్వర్యంలో వీఓఏలు మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీలకు మంగళవారం మచిలీపట్నం జడ్పీ కార్యాలయంలో కలసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాని మాట్లాడుతూ ఏపీలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా 27,637 మంది, జిల్లాలో 2 వేలమందికి పైగా వీఓఏలు పని చేస్తున్నామన్నారు. సుమారు 28 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద మహిళలను, ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతులను చేయడంతో పాటు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పట్టణ, గ్రామీణప్రాంతాల్లో మహిళలకు ఇంటి వద్దకు చేరవేయడంలో వీఓఏలు కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఎంతో సేవ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఎంతో సేవ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత లేకపోవడం బాధగా ఉందన్నారు. మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ను వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని (హెచ్.ఆర్.పాలసీ అమలు చేయాలని) వీఓఏలకు నేరుగా ఎకౌంట్ లోనే వేతనాలు జమ చేయాలని, కనీస వేతనం రూ.25 వేలు ఇప్పించాలని, రూ.5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ పూర్తిగా రద్దు చేయాలని, వీఓఏలకు 5జి అండ్రాయిడ్ ఫోన్లు ప్రభుత్వం అందించాలని, తక్కువ ఉన్న గ్రూపులకు కూడా గౌరవ వేతనం కల్పించాలని విన్నవించినట్లు చెప్పారు.స్పందించిన మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఆయా సమస్యలను గౌరవ వేతనం కల్పించాలని విన్నవించినట్లు చెప్పారు.స్పందించిన మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 3సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ పూర్తిగా రద్దు చేయడానికి, వీఓఏలకు 5జి అండ్రాయిడ్ ఫోన్లు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు విఓఏల సంఘం ప్రతినిధులు తెలిపారు.అర్జీలు సమర్పించిన వారిలో నాగమణి, పద్మ, సరళతో పాటు జిల్లాలోని వీఓఏలు ఉన్నారు.





# యుద్ధప్రాతిపదికన సీసీఆర్సీ పంపిణీ జరగాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**




పార్వతీపురం మన్యం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీసీఆర్ కార్డులు పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సొంత భూమిలేని కాలు రైతులందరికీ కాలు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు. ఖరీఫ్ , రబీ సీజన్లకు సంబంధించి కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే రెవిన్యూ శాఖ జారీచేసి కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్డులు కలిగిన వారు మాత్రమే పంట నమోదు చేసుకునే అవకాశం ఉందని, పంట నమోదు ఆధారంగా పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, ఇతర వ్యవసాయ పథకాలు అమలవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున ఇన్ని ప్రయోజనాలు ఉన్న సీసీఆర్ కార్డులు పంపిణీ త్వరగా పూర్తిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల శాఖాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా త్రైమాసికానికి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివరాలను ఎప్పటికపుడు తమకు నివేదిక అందించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నందున. ఎక్కడా ఎటువంటి కొరత ఉండరాదని తేల్చిచెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా గ్రామ వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎప్పటికపుడు రైతులకు అవసరమైన వాటిని తెలుసుకొని వాటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కందిపంటను ఎక్కువగా ప్రోత్సహించాలని, అందుకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. బిందు సేద్యం ద్వారా 18 వేల హెక్టార్లు లక్ష్యంగా నిర్దేశించుకొని, పంటల దిగుబడి సాధించేలా సూక్ష్మ నీటిపారుదల శాఖాధికారులు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రె పిల్లల పెంపకం యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవాలని, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ మరించి వృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మధరావు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఎ.వి.సాల్మాన్ రాజు, మత్స్య అభివృద్ధి అధికారి యు.చాందిని, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు

**విజయవాడ ఎల్లో సింగం ప్రతినిధి:**





కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

# కుప్పం రైల్వే సమస్యలపై వినతి

**కుప్పం జులై 8 ఎల్లో సింగం**



కుప్పం రైల్వే సమస్యలపై బెంగళూరు డివిజన్ సౌత్ వెస్ట్రన్ రైల్వే మేనేజర్ చైతన్య కృష్ణను బిజెపి నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా బెంగళూరు నుండి కుప్పం మీదుగా విజయవాడకు వందే భారత్ రైలు తో పాటు కుప్పం నుండి బెంగళూరుకు పుష్పుల్ రైలు అదనపు ట్రిప్ పొడిగించాలని వినతి పత్రాన్ని అందించినట్లు బిజెపి కుప్పం ఇంచార్జ్ తులసీనాథ్, వడివేలు, శ్రీధర్ తెలిపారు. బెంగళూరు నుండి కుప్పం మీదుగా చెన్నైకి రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని, బెంగళూరు విశాఖపట్నం వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి రాజధాని కి వెళ్లేందుకు వీలుగా వందే భారత రైలు విజయవాడ వరకు నడపాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తులసి నాథ్ తెలిపారు.

# పురిటిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి స్థలదాత తులసీ రత్నంకు నివాళులు



**చల్లపల్లి సింగం న్యూస్**

పురిటిగడ్డలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 80 సెంట్లు స్థలం విరాళంగా ఇచ్చిన దాత,శతాధిక వృద్ధురాలు నాదెండ్ల తులసీ రత్నం సోమవారం కన్నుమూయగా పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పురిటిగడ్డ పరిసరాలలో అనేక గ్రామాల ప్రజలకు విలువైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో తులసి రత్నం భాగస్వామ్యం చిరస్మరణీయమని తెలిపారు.పురిటి గడ్డకు ఆధ్యాత్మిక ప్రదేశంగా గుర్తింపు తీసుకురావడంలో తులసి రత్నం కుటుంబ సభ్యుల పాత్ర ప్రశంసనీయమన్నారు.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు,పి హెచ్ సి వైద్యులు కే.విజయ రావు,ఆసుపత్రి సిబ్బంది,కమ్యూనిస్టు పార్టీ నేత యద్దనపూడి మధుతో పాటు పలువురు నేతలు,ప్రముఖులు తులసీ రత్నం పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు.

# అభివృద్ధిలో కృష్ణా జిల్లాను మోడల్ జిల్లాగా మలుస్తాం

**- ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడు**
**- తమ కుంభకోణాల నుండి దృష్టి మరల్చేందుకు కులమత రాజకీయాలు**
**- కృష్ణా జిల్లా ప్రతిష్టను గత పాలకులు నాశనం చేశారు**
**- కూటమి ఎమ్మెల్యేలంతా చర్చించుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నాం**
**- పి4, విజన్ 2047 విజయాలకు కేంద్రంగా కృష్ణా జిల్లాను మారుస్తామన్న మంత్రి కొల్లు రవీంద్ర**



అవనిగడ్డ – జూలై 8 (ఎల్లో సింగం న్యూస్):
పేదరిక నిర్మూలనతో పాటుగా అభివృద్ధిలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో గడిచిన ఐదు సంవత్సరాలు ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా భయపడే పరిస్థితులు కల్పించారని అన్నారు. సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. పొరపాటున సోషల్ మీడియాలో గానీ, పత్రికా సమావేశాల్లో గానీ ప్రజా సమస్యలు లేవనెత్తిన వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులు, దాడులతో భయభ్రాంతులకు గురి చేసారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా నిలుస్తోందని, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం కోసమే 'సుపరిపాలనలో తొలి ఏడాది' కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం సంక్షేమం, అభివృద్ధితో పాలన మొత్తాన్ని గాడిన పెట్టామని, ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామని, గుంతలు లేని రోడ్లు సాకారం చేసే లక్ష్యంతో రాష్ట్రంలో సుమారు 40 వేల కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. పెన్షన్, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం పథకాలు ఇప్పటికే అమలు చేశామని, ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా ఆర్థిక అభివృద్ధితో పాటుగా.. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యాన్ని సాధించే దిశగా కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు. జగన్ రెడ్డి తరిమేసిన పరిశ్రమల్ని తిరిగి రాష్ట్రానికి రప్పించామని, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని, జీవో నెం. 217ను రద్దు చేశామని అన్నారు. జగన్ రెడ్డి పాలనంతా దోపిడీలతో నిండిపోయిందని, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ దోపిడీలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం జగన్ రెడ్డి అండతో జరిగిందని, దాన్నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ పేరిట డ్రామాలాడుతున్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కుట్ర రాజకీయాలకు తెరలేపారన్నారు. పల్నాడులో పరామర్శ పేరుతో సింగయ్య అనే దళితుడిని కారు కింద తొక్కి చంపి, పరామర్శ పేరుతో వారి కుటుంబాన్ని బెదిరించారని, అంతకు ముందు పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదాన్ని హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, రప్పా రప్పా నరుకుతాం అనే వారిని ప్రోత్సహిస్తున్నారు. జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులకు ప్రజాస్వామ్య దేశంలో ఉండే అర్హత లేదని హెచ్చరించారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని, జోగి రమేశ్ అనే కొందరు అరాచక శక్తులు కృష్ణా జిల్లా ప్రతిష్టను మసకబారేలా చేశారన్నారు. దాడులు, బూతులు, దోపిడీలతో జిల్లాను అరాచక శక్తులకు అడ్డాగా మార్చారన్నారు. కానీ ప్రస్తుతం జిల్లాలోని ఎమ్మెల్యేలంతా చర్చించుకుని ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్ గా అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం. పి4 ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామన్నారు. విజన్ 2047 ప్రకారం జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కలిసి పని చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వేల బంగారు కుటుంబాలను గుర్తించామని, పెట్టుబడి పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్తే సాధించలేనిది ఏమీ లేదని కూటమి ప్రభుత్వం చూపించబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం





రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యు లు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాను సారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాలలో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమాన్ని కుప్పం మండలం గోనుగురు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని రైతుల పొలాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సీఐ మురళీకృష్ణ ట్రాఫిక్ పై ఉక్కు పాదం

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం సూళ్లూరుపేట జూలై ఎనిమిది
ట్రాఫిక్ సమస్య పై అనేక ప్రతి నిత్యం అనేక పిర్యాదులు వస్తున్నాయని ఎన్నిసార్లు చెప్పిన వాహనదారులు గాని షాపుల యజమానులు గాని వినటం లేదని బజారు వీధుల్లో షాపులు పరిధిని దాటి మరీ ముందుకు వస్తున్నారని, దానివల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, ప్రధాన కూడళ్ళలో సాయంత్రం వేళల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని సిఐ మురళీకృష్ణ తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి పదిహేను వందల చొప్పున పది మందికి అపరాధం వేసినట్లు తెలియజేశారు.మరి కొన్ని షాపుల్లో సిగరెట్లు, గుట్కా పాన్ లు విచ్చలవిడిగా అమ్ముతున్నారని ఆ షాపులపై అపరాధ రుసుము వేస్తున్నామని, శ్రీ సిటీ సెజ్, మాంబట్టు సెజ్ ల వలన సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో కార్మికులు ఎక్కువగా ఉండడం బజారు వీధుల్లో సాయంత్రం పూట రద్దీ ఎక్కువగా ఉంటుందని దీనివలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని అటు వాహనదారులు, ఇటు షాప్ యజమానులు సహకరించాలని తెలియజేశారు.



ఆయన వెంట సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడు, శ్రీహరికోట ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పనులను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి
విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తా మరియు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు ఆదేశాలు మేరకు సంబంధిత అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చేపట్టిన బాలుర ఆశ్రమ పాఠశాల, మొండెంకల్లు గ్రామం, కురుపాం మండలం యొక్క నిర్మాణములో వున్న పనులను మంగళవారం పరిశీలించారు. ఆమోదము పొందిన ప్లాన్ల ప్రకారం నిర్మాణములు జరుగుతున్నది లేనిది తనిఖీ చేస్తున్నామని, నాణ్యత పరీక్షలు చేసిన పిదప పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తనిఖీ అధికారులు పేర్కొన్నారు. తనిఖీల లో విజిలెన్స్ డీఈ సత్యన్నారా యణ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ పద్ధతిలో నవధాన్యాలు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఎమ్.శ్రవణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్. భారతి ఆధ్వర్యంలో వరి డ్రమ్ సీడ్ పద్ధతిలో నవధాన్యాలు వేయడంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో ముందుగా ఐదు రకాలు నవధాన్యాలు మినుములు రెండు కేజీలు, పెసలు రెండు కేజీలు, ఉలవలు రెండు కేజీలు, బొబ్బర్లు రెండు కేజీలు గోంగూర పావు కేజీ, తోటకూర పావుకేజి, నువ్వులు కేజీన్నర మొత్తం ఒక ఎకరానికి పది కేజీలు చొప్పున వేద చల్లి, తరువాత డ్రమ్ సీడర్ వేసుకువాలని సూచించారు. ఇలా వేయడం వేయడం వల్ల కలుపు తగ్గుందని, నవధాన్యాలను వీడింగ్ చేస్తే భూమిలో సేంద్రియ కర్బనం ఏర్పడి, భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చాన్నారు.అదేవిధంగా ఈ డ్రమ్ సీడ్ పద్ధతిలో వేసుకోవడం వల్లనారు మడి ఖర్చు, ఉడుపు, నారుతీత ఖర్చులు సుమారుగా ఎనిమిది వేలు వరకు తగ్గుతుందని, సాధారణ పద్ధతి కంటే అధికంగా ఐదు బస్తాలు ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. గంజి శ్రీరాములు, కుడమల శ్రీనివాసరావు సాధారణ పద్ధతి కంటే అధికంగా ఐదు బస్తాలు ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. గంజి శ్రీరాములు, కుడమల శ్రీనివాసరావు రైతుల ఎకరన్నార పొలంలో ఈ పద్ధతి వేయించారు. కావున రైతులందరు ఈ పద్ధతిని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ సీఎహెచ్. శారద,మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, ఐసీఆర్పీలు అల్లు వెంకటరమణ, చింతాడ లక్ష్మణ, కొండతామర అప్పలరాజు, రైతులు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే

**-తిరుపతి రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా జాతర**

**-అమ్మవారి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గారికి కర్పూర హారతులతో ఘనస్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు.**

**-జాతరలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**-ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే**



**తిరుపతి రూరల్ జూలై 8/ఎల్లో సింగం**

తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని తిరుమల నగర్ పంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా గంగమ్మ జాతరను నిర్వహించారు. జాతరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు జాతరలో అమ్మవారికి ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు గంగ జాతరకు విచ్చేసిన ప్రజలను భక్తులను ఆప్యాయంగా పలకరించారు ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, ఉమ్మడి మంగళం గ్రామ పంచాయతీ అధ్యక్షులు కే ఈశ్వరయ్య తిరుమల నగర్ గ్రామ పంచాయతీ అధ్యక్షులు గోవిందరాజులు గ్రామ ప్రధాన కార్యదర్శి చంద్ర తిరుమల నగర్ గ్రామ పంచాయతీ అధ్యక్షులు గోవిందరాజులు గ్రామ ప్రధాన కార్యదర్శి చంద్ర డిల్లీ బాబు రాంజీ జన పట్టాబిరామ్ సుధాకర్ %ఖుజఎ% రమేష్ రాజశేఖర్ విజయ్ దాము సురేష్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం





**,ఎల్లో సింగం,చీరాల జులై 8**

చీరాల పట్టణంలోనీ రెండవ వార్డు శ్రీనివాస నగర్ నందు "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ మద్దులూరి మాల కొండయ్య గారు పాల్గొన్నారు ఇంటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని సమస్యలను తక్షణమే పరిష్కారి%శీ%చాల అధికారులకు ఆదేశాలను జారిచేశారు. ఈ సందర్భంలో ఏమ్మెల్యే కొండయ్య గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మాజీ సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివెశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు సంక్షోభం ఉన్న ఏపీని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్స్ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర సలహాదారునిగా బత్తుల మురళి : మట్ట ప్రకటన

**నరసరావుపేట ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

నరసరావుపేటలో సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్ మరియు లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సలహాదారునిగా సామాజికవేత్త బత్తుల మురళి నీ నియమించినట్లు జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. బత్తుల మురళి నిత్యం ప్రజలకు చేస్తున్న అన్నదాన, తదితర ప్రజాహిత కార్యక్రమాలను గురించి ప్రత్తిపాటి చంద్రమోహన్ కు మట్ట వివరించారు.నరసరావుపేట లో నేషనల్ సమ్మిట్ కు సహకరించిన బత్తుల మురళి ఎఫ్ ఆర్టీఐ లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారని, ప్రజా సేవ చేస్తున్న మురళిని రాష్ట్ర సలహాదారునిగా ప్రత్తిపాటి నియమించారని మట్ట తెలియజేశారు. సంస్థ సిద్ధాంతాలు, ఆశయాల సాధన కోసం కృషి చేస్తానని మురళి హామీ ఇచ్చారనీ తెలిపారు. కాగా మురళి నియామకం పట్ల పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ మట్ట ప్రసాద్, జాతీయ కార్యదర్శి బి.బి.వి.నరసింహారావు,



జాతీయ కార్యవర్గ సభ్యులు అంగీకరించారని అందరి ఆమోదంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారులుగా బత్తుల మురళిని నియమించామని తెలిపారు.

# ఎన్సీడి సర్వేను పరిశీలించిన వైద్య బృందం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

జిల్లాలో అసంక్రమిక వ్యాధుల సర్వేను రిమ్స్ వైద్య కళాశాల ఎస్.పిఎం విభాగం వైద్య బృందం పరిశీలించడం జరుగుచున్నదని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి .జగన్ మోహనరావు వెల్లడించారు.ఈ మేరకు ఉల్లిబద్ర గ్రామంలో వైద్య బృందం చేపడుతున్న సర్వేను మంగళవారం ఆయన పర్యవేక్షణ చేశారు. శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాల ఎస్పిఎం విభాగం అషోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.మనోజ్ తన వైద్య బృందంతో కలిసి గ్రామంలో జరిగిన సర్వే నైపుణ్యత ప్రమాణాలను పరిశీలించారు.గ్రామంలో పలువురికి అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆ నివేదికలను వైద్య బృందం పరిశీలించారు. గ్రామంలో మూడు రోజుల వరకు సర్వే పరిశీలిస్తారు అని తెలిపారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గరుగుబిల్లి పిహెచ్సీ లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో వైద్య



సేవల తీరుపై సమీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. సంతోష్ కుమార్, ఎస్పిఎం విభాగం వైద్యులు,ఆరోగ్య పర్యవేక్షకులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసేందుకు చల్లపల్లి నుండి విజయవాడ వెళ్లిన పసుపులేటి సాయి చంద్



**విజయవాడ. జులై 8::ఎల్లో సింగం న్యూస్**

మాట సాయం ఎవరైనా చేస్తారు అపదలో అవసరమ్కెన సమయంలో రక్తదానం చేయడం గొప్ప విషయమే.విజయవాడ లోని మణిపాల్ ఆసుపత్రిలో కాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతున్న రమేష్ అనే వ్యక్తికి %ూ-జవ ఎశ్రీశీశీస% కావాలని ప్రముఖ నాయకులు కడవకొల్లు నరసింహారావు గారు మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ గ్రూప్ నిర్వాహకులను సంప్రదించారు. ఈ విషయమై గ్రూప్ లో పోస్ట్ చేయగా, చల్లపల్లి కి చెందిన పసుపులేటి సాయి చంద్ గారు స్పందించి ఈరోజు ఉదయం చల్లపల్లి నుండి విజయవాడ మణిపాల్ హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేశారు.అరుదుగా లభ్యమయ్యే %ూ-జవ% బ్లడ్ అందుబాటులో లేక దాదాపు వారం రోజులుగా ఇబ్బంది పడుతున్నామని, మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ వారిని సంప్రదించగా వెంటనే రక్తదాత వచ్చి రక్తదానం చేసారని, సాయి చంద్ కి రోగి బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు"రక్తదానం మహా దానం""అత్యవసర సమయాలలో రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి"

# కార్నియాలు దానం




**చల్లపల్లి. జులై 8::ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లికి చెందిన భృగుమళ్ళ గాంధీ మృతి చెందగా వారి బంధువులు కార్నియాలు దానం చేశారు. కొంతకాలంగా తెనాలిలో ఆశ్రమంలో ఉంటూ గాంధీ మృతి చెందగా, ఆయన మృతదేహాన్ని చల్లపల్లికి చేర్చారు. వాసవి క్లబ్ ప్రతినిధి కొల్లిపర నరేంద్ర వారికి నేత్రదానం పట్ల అవగాహన కలిగించగా, గాంధీ నేత్రాల నుంచి రెండు కార్నియాలు దానం చేసేందుకు బంధువులు అంగీకరించారు. విజయవాడ ఎల్.వీ ప్రసాద్ సిబ్బంది రెండు కార్నియాలను సేకరించి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గోళ్ళ వెంకటరత్నం, కొల్లిపర నరేంద్ర పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

ఓటర్ల జాబితా తయారీలో నిర్దిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అన్నారు. ఓటర్ల జాబితా పునఃశ్చరణపై బూత్ స్థాయి అధికారులకు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఓటరు కొత్తగా చేరడం, ఓటరు జాబితా నుండి తొలగించడం, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారేటప్పుడు సవరణ చేయడం వంటి ప్రక్రియలు ఓటర్ జాబితా సవరణలో ప్రధానమైన అంశాలన్నారు. ఇందుకు సంబంధించిన ఫారం 6, ఫారం 7, ఫారం 8 లను సంబంధిత ఓటర్ల నుండి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశా రు. ఈ దరఖాస్తుల ను కచ్చితంగా విచా రణ చేసి తదుపరి ఓటర్ల జాబితాలో చేర్చుటకు అర్హతలు ఉన్నది లేనిది తేల్చా ల్సిన అవసరం ఉంద న్నారు. ఓటరు పునః శ్చరణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల సంఘం నుండి ఎప్ప టికప్పుడు వచ్చే సూ చనలు,ఆదేశాలు పాటించాలని ఆయ న చెప్పారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సేఫ్ జోన్ క్యాంపస్







బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ టీం ఐజీ ఆర్కే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వి.మాధవరెడ్డి ఆదేశాలు మేరకు మంగళవారం "ఆపరేషన్ సేఫ్ జోన్ క్యాంపస్" కార్యక్రమంలో బాగంగా జిల్లాలో గల అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారు లు మరియు సిబ్బంది వారి పరిధిలో గల స్కూళ్లు, కళాశాలలో దగ్గర్లో 100 మీటర్ల దూరంలో ఉన్న కిరాణా షాపులు,పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే నిషేధిత పదార్థాలు(గంజాయి,పొగాకు సంభందిత ఉత్పత్తులు, ఖైనీ,గుట్కా వినియోగం , అమ్మకం వంటివి విద్యాసంస్థలు పరిసర ప్రాంతాల్లో నిలివరించే ఉద్దేశంతో ఈ ఆకస్మిక దాడులు సాగాయి. ఈ దాడు ల్లో బాగంగా నిషేధిత పదార్థాలు(గంజాయి,పొగాకు సంభందిత ఉత్పత్తులు, ఖైనీ,గుట్కా) అమ్మే వారిని పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము ను వసూలు చేశారు. ఆరోగ్యానికి హానికరమైన నిషేధిత పదార్థాలు అయిన ఖైనీ , గుట్కా, గంజాయి , సిగరెట్ వంటి వినియోగం , అమ్మటం వంటి వాటిని నివారించుట కొరకు ఈ ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నామని, విద్యాసంస్థలు వద్ద నిషేదిత పదార్దాలు అమ్మకం, వినియోగం, ప్రచారం వంటివి చేయరాదని,అలా చేసిన వారిపై చట్టప రమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# హరితాంధ్ర కోసం అడిగేద్దాం - ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

## ఉత్తరాపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి








కొత్తవలస:ఎల్లో సింగం ప్రతినిధి

కొత్తవలస:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా గౌరవ రాష్ట్ర ప్రజాప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట శాసన సభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి... మొక్కల్ని నాటి పర్యావరణానికి ఊపిరి పోసి కాలుష్యాన్ని తరిమికొట్టి మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని తెలిపారు. వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని హాయినిచ్చే నీడతో పాటు అందమైన పూలు, పల సాయంతో మానవజాతి మనుగోడుకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు...ఈ సందర్భంగా వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చిన్న,సన్న కారు రైతుల కొరకు ప్రభుత్వం సపోటా, జామి, మామిడి మొక్కలను అందిస్తున్న ప్రోత్సాహకంలో భాగంగా కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామంలో సింగంపల్లి చిన దేముడమ్మ గారి పొలంలో సపోటా మొక్కలు నాటడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము,మాజీ జెడ్పిటీసీ కోళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, ఏపీఓ యాళ్ల జనార్దన్ రావు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రసన్న కుమార్ రెడ్డి పై జగన్ చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమే - ఎమ్మెల్యే కోళ్ల

## రాజకీయల్లోకి మహిళలను లాగే నీచమైన సంస్కృతి వైసీపీతోనే మొదలైంది

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూన్ 8 :-

మహిళలను గౌరవించడం సామాజిక సభ్యత, సంస్కారం... మహిళలను ఆడపిల్లగా భావించే సంస్కృతి మనదని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలిపారు...కాని వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకో పదజాలంతో దూసిస్తున్నారన్నారు...మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ పార్టీ దిగజారుడుతనానికి పరాకాష్ట.... ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మీ సొంత కుటుంబ సభ్యులు స్వాగతిస్తారా...? జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు వైసిపి నేత ప్రసన్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు...



# సొసైటీ చైర్మన్ నియమించిన మాగాపు బాబురావు కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నేతలు

దేవిపట్నం జూలై 8 (ఎల్లో సింగం ప్రతినిధి):

పార్టీకి కట్టుబడి పార్టీ అనుసరించి, గత 33 సంవత్సరాల నుండి పార్టీ కోసమే పని చేస్తూ దేవీపట్నం మండలం విజయపదంలో నడిపిస్తూ... క్రియాశీల కార్యకర్తగా పార్టీలో తన జీవితాన్ని ప్రారంభించి అంచులంచులుగా ఎదిగి పార్టీకి విధేయుడుగా పనిచేస్తూ 33 సంవత్సరాల నుండి పార్టీలో కష్టపడుతూ విద్యా కమిటీ చైర్మన్గా, మండల తెలుగు యువత అధ్యక్షుడిగా, మండల పార్టీ ప్రెసిడెంట్గా, జిల్లా యువత కార్యదర్శిగా, జిల్లా రైతు కార్యదర్శిగా, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శిగా, దేవీపట్నం మండల క్లస్టర్ ఇంచార్జిగా పలు పదవుల్లో కొనసాగుతూ దేవీపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీని ఏకధాటిగా నడిపించున



వ్యక్తి మండలం లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీని విజయపథంలోకి నడిపించి పార్టీ విధేయుడైన మాగాపు బాబురావునీ పార్టీ గుర్తించి దేవీపట్నం మండలం ఇందుకూరుపేట సొసైటీ చైర్మన్ గా నామినేట్ చేయడం చాలా సంతోషించవలసిన విషయమనీ మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ నాయకుడికి నామినేట్ చేయడానికి హర్షిస్తు నామినేట్ చేసిన రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాలు శిరీష విజయ్ భాస్కర్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ....... నూతనంగా నియమించబడిన మాగాపు బాబురావుకి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసారు..

# మనిషి చనిపోయాక మన పిడికిలితో మట్టిపోయడం గొప్ప విషయం కాదు సోదరా

మచిలీపట్నం. జులై 8::ఎల్లో సింగం న్యూస్.

రక్తం అందక చావుబ్రతుకుల్లో ఉన్నవారికి మన పిడికిలి బిగించి రక్తదానం చేసి బ్రతికించేలా చేయడం గొప్ప విషయం. రక్తం అందక ఎవరు మరణించకూడదు అనే గొప్ప సంకల్పంతో అందరూ బాగుండాలని మానవత్వంతో... రక్తదానం చేయండి. రక్తదానం అంటే కేవలం ఒక ప్రాణాన్ని కాపాడటం మాత్రమే కాదు ఆ ప్రాణాన్ని నమ్ముకుని ఉన్న మొత్తం కుటుంబాన్ని కాపాడినట్టే సోదరా... ఆ కోవకు చెందిన వారే రక్తదాతలు. అటువంటి గొప్ప పనిని కోడూరు మండలం జరుగువానిపాలెం గ్రామానికి చెందిన అప్పికట్ల ప్రభాకర్ గారు చేశారు. వృత్తి రీత్యా హైదరాబాద్ లో ఉంటున్నప్పటికీ, "మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్" గ్రూప్ లో %బా-జవ ఎశ్రీశీశీం% కావాలి అని పోస్ట్ చూడగానే నేను ఇస్తాను అంటూ ఎక్కడికైనా వెళ్ళిపోతారు ప్రభాకర్ గారు. మరలా 3 నెలల కాలం గడిచిన తర్వాత మరోసారి రక్తదానానికి సిద్ధమైపోతారు. అందులో భాగంగానే.. మచిలీపట్నంలోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తికి అత్యవసరంగా %బా-జవ% బ్లడ్ కావాలని సోమవారం మధ్యాహ్నం గ్రూప్ లో పోస్ట్ చేయగా, అన్నా నేను ఇస్తాను అంటూ వెంటనే



మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేసి వచ్చారు ప్రభాకర్. ఈ గ్రూప్ ద్వారా ఇప్పటికి ఆయన 5 సార్లు రక్తదానం చేశారు.

# ఏడాది కాలంలోనే 118కోట్లతో నగరంలో అభివృద్ధి చేశాం

**-ఇంకా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం**

**-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-27వ డివిజన్ లో పార్టీ పరిశీలకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే**

**-ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి**



అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి :

తొలి ఏడాదిలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 27వ డివిజన్ పరిధిలో అశోక్ నగర్ నందు ఆయన ఇవాళ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఆకస్మికంగా ఆయన నేరుగా స్థానిక నాయకులు నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారితో కలిసి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలపై కూడా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని ఆయనపై నమ్మకంతోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన తర్వాత 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని.. 8.5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాత అమరావతి వేగం పుంజుకుందని 2029కల్లా రాజధాని పూర్తి చేస్తారన్నారు. అలాగే పోలవరం పనులు కూడా 2027 కు పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో గతంలో కియా పరిశ్రమ రావడం వల్ల.. దాని అనుబంధంగా పెద్ద ఎత్తున ఆటోమొబైల్ పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, ఇతర రంగాల్లో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. ఒక అనంతపురం జిల్లాకే పదివేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు గతంలో 1800 క్యూసెక్కులు ఉండగా 3500 క్యూసెక్కులకు పెంచుతున్నారని.. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించారని దగ్గుపాటి అన్నారు. నగరంలో 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కూడా 90 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తామని.. అలాగే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. 10 నుంచి 15ఏళ్లుగా ఉన్న రోడ్ల సమస్యకు కూడా పరిష్కారం చూపించమన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగితే వచ్చే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ ఇంచార్జ్ సరిపూటి శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్టియూసీ నగర అధ్యక్షుడు పూల భాష, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్, టిడిపి నాయకులు నారాయణస్వామి, మణికంఠ బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి చేరుకున్న హెూం మంత్రి అనిత

### ఎమ్మెల్యే బేబినాయన మంత్రికి ఘనస్వాగతం



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం బొబ్బిలి కోటకు చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు హెూంమంత్రి అనిత బొబ్బిలి వచ్చారు. కోటకు వచ్చిన మంత్రికి ఎమ్మెల్యే బేబినాయన, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెూం మంత్రి అనితకు పోలీసులు గౌరవ వందనం చెప్పి స్వాగతం పలికారు..

## మహిళల పట్ల అసభ్య గా మాటాడే నీచులు ను, సమాజం నుండి వెలివేయాలి



మహిళల పట్ల అసభ్య గా మాటాడే నీచులు ను, సమాజం నుండి వెలివేయాలి. నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వీడికి ఏమి పొయ్యే కాలం వచ్చింది.... ప్రశాంతి రెడ్డి గారిని అనరాని అనరాని మాటలు అంటున్నాడు. వీడికి సిగ్గూ శరం ఉందా సొంత వారిని చెల్లెలు కావలసిన వారినే ఇలా ఎత్తి పోస్తుంటే ఇక మామూలు స్త్రీల పట్ల వీళ్ళకు ఏమి గౌరవం ఉంటుంది? ఈ వైసిపి పార్టీ లో ఉన్న వారికి స్త్రీల పట్ల గాని సొంత ఇంట్లో వాళ్ళ పట్ల గాని ఏమాత్రం విలువలు లేక విర్రవీగుతున్నారు.మహిళలు అందరూ ఏకం కావాలి వీళ్ళ తాట తీయాలి. కదలండి కదిలించండి. ఆడవారు అబలలు కాదు, ఆదిపరాశక్తిలు అని తెలియాపరచాలి లగడపాటి కృష్ణకుమారి మహిళా వైస్ ప్రెసిడెంట్ పూతలపట్టు నియోజకవర్గం

# గత ప్రభుత్వంలో గంజాయి సాగు అధికం

**- మహిళలు పై నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అగౌరవంగా మాట్లాడారు**

**- రాష్ట్ర హెూమ్ మంత్రి అనిత**



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

రాష్ట్రంలో గంజాయి సాగు గత వైసీపీ ప్రభుత్వం లోనే అధికంగా ఉందని, దానిని నివారణకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి కోట లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుందని అన్నారు,రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తూ, సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం హాయంలో గంజాయి సాగు చాలా ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం ఈగల్ టీమ్స్ సహాయంతో గంజాయి పంటలను ధ్వంసం చేసి, వారికి ప్రత్యామ్నాయ వ్యవసాయం ఏర్పాటు చేసి, గంజాయిపై ఉక్కుపాదం మోపామని మంత్రి అనిత తెలిపారు, టీడీపీ మహిళా ఎమ్మెల్యే అయినటువంటి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.వైసీపీ డిఎన్ఎ ఉన్నవారు మహిళలకు ఎప్పుడు గౌరవం ఇవ్వరని ఎద్దేవా చేశారు.మీ ఇంట్లో మహిళలను కూడా ఇలానే అవమానిస్తారా అంటూ మంత్రి అనిత ప్రశ్నించారు..? మహిళలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎవరైనా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతి రెడ్డి కి అన్ని విధాలుగా అండగా ఉంటాం ఏపీ ప్రభుత్వ విప్



నందిగామ ఎల్లో సింగం

కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీద నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నాను. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడడం వైకాపా నాయకుల డీఎన్ఏ లో ఉంది. ఆ పార్టీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుండి నేడు ప్రసన్నకుమార్ రెడ్డి దాకా ఇదే తీరు.. అమరావతి మహిళా రైతుల మీద , తెలుగుదేశం ,జనసేన, బీజేపీ మహిళల మీద సామాజిక మాధ్యమాల్లో వీళ్ళు అనేక రకాలుగా వ్యక్తిత్వ హననం చేయడం హీరోయిజం అనుకుంటున్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీ లో మహిళలను కించపరుస్తూ బూతులు మాట్లాడిన నీచ చరిత్ర ఈ వైకాపా నాయకులది.. ఒక మహిళ చేతిలో ఓటమి జీర్ణించుకోలేక పోతున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్ళు మీ బూతుల పాలన అవినీతి పాలన చూసి ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదు అయినా మీ బుద్ధి మారలేదు..మీ మురికి మాటలకు తగిన మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం. ప్రశాంతి రెడ్డి కి అన్ని విధాలుగా అండగా ఉంటాం.

# తోతాపూరి మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

**- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్?ను కోరిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**- తోతాపురి మామిడి రైతులకు 12 రూ. మద్దతు ధర అందచేశాం**

**- మామిడి రైతుల కోసం మార్కెట్ మద్దతు కింద రూ.260 కోట్లు ఆర్థిక సాయం అందచేయండి**

**- వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని వినతి**





ఢిల్లీజులై 8(ఎల్లో సింగం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తోతాపూరి మామిడిని పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను ఏపీ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మంగళవారం ఢీల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి చౌహన్ తో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తొతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందుగానే గ్రహించి, ధర రూ.8 కన్నా తక్కువకు పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తొతాపురి మామిడి పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందచేయాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం (%వీ×టా%) క్రింద తొతాపూరి మామిడిపండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12/- ఇందులో రూ.8/- ను ఫ్యాక్టరీలు / వ్యాపారులు చెల్లించగా, మిగిలిన రూ.4/- ను రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం భరించనుందని, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందించాలని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రతిపాదిత పంట కోసం %వీ×టా% క్రింద ధర లోటు చెల్లింపు (%ూణూ%) అమలులో కనీస మద్దతు ధరలో (%వీ×ూ%) 50% ను రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు, కేంద్ర ప్రభుత్వం 100% భరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్ల లోని బుందేల్?ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరు లో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో మామిడిపండు గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పెరగడం మరియు ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, ధరలు గణనీయంగా పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరం ఉందన్నారు. రూ.12/- కిలో ధరకు, మొత్తం అంచనా వ్యయం రూ.780 కోట్లు అవుతుందని, ఇందులో ఫ్యాక్టరీలు / వ్యాపారులు ప్రతి కిలోకు రూ.8/- చెల్లించగా, అంచనా వ్యయం రూ.520 కోట్లు, మిగిలిన రూ.260 కోట్లు (రూ.4/- కిలోకు) ప్రభుత్వ భాగస్వామ్యంగా ఉంటుందన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం, రైతుల ప్రయోజనాన్ని కాపాడటానికి, ధర పతనం అయిన నేపథ్యంలో మార్కెట్ మద్దతు పథకం (%వీ×టా%) క్రింద ఆర్థిక సహాయం రూ.260 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. మైక్రో ఇరిగేషన్ అమలు ద్వారా వ్యవసాయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఎరువుల వినియోగం, కూలీ ఖర్చులు మరియు ఇతర పెట్టుబడులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 సెక్షన్ 46(2) ప్రకారం, రాయలసీమ, ప్రకాశం మరియు ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిందని, ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాలలో తోట పంటల సాగుకు అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉన్నప్పటికీ, తరచూ ఏర్పడుతున్న ఎండలు మరియు బోర్లు ఎండిపోవడం వలన రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. రైతులలో 78% మంది చిన్న మరియు అతి చిన్న రైతులే కాగా, మైక్రో ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు అవసరమైన 45% రైతుల వాటాను భరించలేని స్థితిలో ఉన్నారని, వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి, ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదు సంవత్సరాలలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామని, 15% వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పథకం కింద, చిన్న మరియు అతి చిన్న రైతులకు 90% సబ్సిడీతో, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి చౌహన్ కు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి అండగా నిలిచిన జనసైనికులు



రంపచోడవరం జులై 8(ఎల్లో సింగం ప్రతినిధి)

:జనసేన కార్యకర్త బచ్చల ఆదినారాయణ ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఘటన రంపచోడవరం మండలం బూసిగూడెం గ్రామం లో జరిగింది. అగ్ని ప్రమాదం సంభవించడం తో ఆదినారాయణ కుటుంబం సర్వం కోల్పోయింది. విషయం తెలుసుకున్న జనసైనికులు మేమున్నాం అంటూ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచారు. దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నటువంటి మంగళవారం ఆ కుటుంబానికి 75 కిలోల బియ్యం, కూరగాయలు తో నిత్యావసర వస్తువులు ఆ కుటుంబానికి అందచేశారుజనసైనికులు మేమున్నాం అంటూ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచారు. దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నటువంటి మంగళవారం ఆ కుటుంబానికి 75 కిలోల బియ్యం, కూరగాయలు తో నిత్యావసర వస్తువులు ఆ కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమం లో రంపచోడవరం నియోజకవర్గం పాయింట్ అఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖరరెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కాకి స్వామి,మండల అధ్యక్షులు పీఆర్పీ శ్రీను,జనసేన వీరమహిళ పండా వరలక్ష్మి, విశాలాక్షి, ఎర్రయ్య, రాగల సురేష్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

### పుస్తక ఖర్చులు చెల్లించిన రూప గణేష్



చల్లపల్లి. జులై 8

చల్లపల్లి: నేటి సమాజంలో సేవ చేసే వాళ్ళు చాలా అరుదుగా కనపడ తారు.. వాళ్లలో సేవ చేసేవాళ్లు రూప గారు, మచిలీపట్నం లో బ్యూటీషియన్ గా డిజైనర్ గా అనేకమంది మహిళ లకు ఉపాధిని చూపిస్తూ, మచిలీపటం పరిసర ప్రాంతాల్లో ఎన్నో దానధర్మాలు చేస్తూ ఒక మేకప్ ఉమెన్ గాను, బ్యూటిషన్, ఎన్నో అవార్డులు తీసు కొన్న రూపా గారు ఈరోజు జన్మదిన సందర్భంగా చల్లపల్లికి చెందిన నిరుపేద మహిళ అశ్వినీకు చదువు నిమిత్తం పుస్తకాలు కు ఆర్థిక సాయం అందించినారు. రూపా గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయం శక్తితో కష్టపడి ఉన్నత స్థాయికి రావాలని , ఉన్నదానిలో దానధర్మాలు చేస్తూ ప్రతి ఒక్కరు ఉండాలని అన్నారు

# కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

**-ఎన్ని ఆటకాలు కలిగించిన అభివృద్ధి..సంక్షేమం ఆపలేరు**
**-ఫ్యాక్షనిజంకు జగన్ వంత పాడుతున్నారు**
**-అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ కుతంత్రలు**
**-సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్**



రామచంద్రపురం, జులై 8:ఎల్లో సింగం

జగన్ ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, ఫ్యాక్షనిజం కు వంత పాడుతూ జైలు యాత్రలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరువురు రామచంద్రపురం లోని 7,8,9 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ముందుగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కూటమి విజయంతో పిల్లిలా మారిపోయారన్నారు. గత ఐదేళ్లలో కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమర్ రాజా, కియా వంటి పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కాకుండా కృషి చేసాం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్,ఆర్అండ్ బి ద్వారా రోడ్లన్నీ బాగు చేసామన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైంది అన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ మండల నాయకులు, 7,8,9 వార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# త్వరలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో సుపరిపాలన**
**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తాం**
**-నల్లమాడ మండలంలో ఇంటింటికి కార్యక్రమంలో పల్లె సింధూర రెడ్డి వెల్లడి**



నల్ల మాడ :08ఎల్లో సింగం

గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అతి త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుదల రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం మసక వంకపల్లి లో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి కూటమి పాలన అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్



రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి తీరుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ ఐదేళ్లగా రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు . అలాగే తన భర్త వారం రోజుల నుంచి కనిపించలేదని మూలప్ప గారి పల్లి కి చెందిన రాజమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అక్కడే ఉన్న పోలీసులు పిలిపించి తక్షణం రాజమ్మ భర్త దేవరకొండ రమణ ఆచూకీ తెలపాలని ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశించారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల టిడిపి నాయకులు మైలే శివశంకర్ దొన్నికోట కేశవరెడ్డి ,సలాం ఖాన్, ఎల్ఐసి నరసింహులు , గడ్డం రమణారెడ్డి ,బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి , సుబ్బరాయుడు ,విష్ణు ,పాపారాయుడు, మంజునాథ్ రెడ్డి, మణిమాల , మైలే రామచంద్ర , అరవింద్, మసవంకపల్లి పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు 5వ రోజు కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి రూరల్ మండలం జూలై 8/ఎల్లో సింగం

తిరుపతి రూరల్ మండలం తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని కోళ్లఫారం– 2 లో 5వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన పులివర్తి నానిపంచాయతీలోని ఇంటి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలు పంచుతూ కొనసాగుతున్న కార్యక్రమం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని ఇప్పటివరకు జరిగిన జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ కొనసాగుతున్న కార్యక్రమం.

# 13 న నరసరావుపేటలో ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు : మట్ట ప్రసాద్ పిలుపు

**-బత్తుల మురళి ప్రమాణ స్వీకారం**
**-అవార్డుల ప్రదానం**
**-జాతీయ,రాష్ట్ర కమిటీల సమావేశం**



నరసరావుపేట,జూలై 8:యెల్లో సింగం న్యూస్ ప్రతినిధి

నరసరావుపేట,జూలై 8: ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు ఈ నెల 13 వ తేదీ ఆదివారం నరసరావుపేటలోని ఇసప్పాలెం ఉదయం 10 గంటలకు జరుగుతుందని జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ తెలిపారు. ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ హాజరవుతారని, రాష్ట్ర సలహాదారునిగా నియమించబడిన బత్తుల మురళి ప్రమాణ స్వీకారం,ఎఫ్ ఆర్టీఐ అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. భోజన విరామం తర్వాత ప్రత్యేకంగా జాతీయ, రాష్ట్ర కమిటీల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులు తీరు, రాష్ట్ర కమిషన్ కార్యాలయం లో హియరింగ్ కేసులు పెండింగ్,మానవ హక్కులు, అవినీతి పై కార్యకర్తల పోరాటం, కార్యకర్తలకు రక్షణ తదితర అంశాలపై చర్చ జరుగుతుందని వివరించారు. అవార్డు గ్రహీతలకు,ప్రముఖ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని మట్ట ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోనీ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర సదస్సులో పాల్గొనాలని, ప్రతి, జిల్లా నుండి ప్రతినిధులు విధిగా హాజరు కావాలి అని పిలుపునిచ్చారు.

# పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.

బొబ్బిలి పట్టణంలోని మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ రావు ఆదేశాల మేరకు బొబ్బిలి డీఎస్పీ భవ్యరెడ్డి సూచనలతో ఆపరేషన్స్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రములో భాగంగా బొబ్బిలి పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్, ఎస్ఐ రమేష్ మరియు సిబ్బందితో పాన్ షాపులు మరియు బడ్డీ దుకాణాలు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ భవ్యరెడ్డి మాట్లాడు తూ మాట్లాడుతూ డ్రైవ్‌లో భాగంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై క్షుణ్ణంగా సోదాలు జరుపుతున్నామని,అక్రమ విక్రయాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చే స్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో కొన్ని షాపులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు..

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in

# చంద్రబాబు దూర దృష్టికి నిదర్శనమే పట్టిసీమ

**- సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**

**- రంగన్నగూడెంలో పట్టిసీమ గోదావరి జలాలకు ఘనంగా జలహారతి**





గన్నవరం ఎల్లో సింగం ప్రతినిధి :

కృష్ణాడెల్టా లోని లక్షల ఎకరాలకు సకాలంలో సాగునీరు అందించేందుకు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఈనెల మూడో తారీఖున పట్టిసీమ పంపు హౌస్ దగ్గర వదిలిన గోదావరి జలాలు ఈరోజు ఉదయం కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కుడి ప్రధాన కాలువ కి.మీ. 130 దగ్గరకు వచ్చిన నేపథ్యంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి వేద పండితులతో శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పైనుంచి వస్తున్న గోదావరి తల్లికి పూలు,పసుపు, కుంకుమ జల్లి ఘనంగా జలహారతి సమర్పించారు.ఇదే విషయమై రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ దేశంలోనే నదుల అనుసంధానం చేసిన ఘనత చంద్రబాబుదే అని 2015 నుంచి 2019 వరకు 263 టీ.ఎం.సీ. ల గోదావరి జలాలను కృష్ణా డెల్టా లోని 13 లక్షల ఎకరాలలో ఉన్న వ్యవసాయ, ఆక్వారంగాలకు నీరు ఇవ్వడం వల్ల రైతులకు 50,000 కోట్లు ఆదాయం రావడంతో పాటు భారతదేశ జి.డి.పి. లో కృష్ణా జిల్లా రెండోవ స్థానంలో నిలిచిందని అన్నారు. నారుమడులు సిద్ధం చేసుకుంటూ వెదజల్లిన రైతులకు రెండవ తడికి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో పట్టిసీమ ద్వారా సకాలంలో నీరు అందించినందుకు రైతులు తరఫున ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టిసీమ ద్వారా గన్నవరం మెట్ట ప్రాంతానికి నీరు అందించడానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రెండు కోట్ల సొంత నిధులతో మోటర్లు ఏర్పాటు చేశారని ఆయకట్టు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జూలై రెండవ వారంలోని ఈరోజు శ్రీశైలం నుంచి సాగర్ కి నీటిని విడుదల చేయడం చాలా శుభసూచకమని భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రాన్ని మార్చే "పోలవరం - బనకచర్ల" లింకు ప్రాజెక్టు సహకారం కావాలని గోదావరి తల్లిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం కుడి ప్రధాన కాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆరెటి హనుమయమ్మ, మల్లవల్లి నీటి సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథ రామయ్య, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, రైతు ప్రముఖులు వేణుబాబు, కొలుసు గంగాజలం, బత్తుల సాంబశివరావు, పల్లగాని వీరాంజనేయులు, బత్తుల గంగాధర రావు, కనకవల్లి శేషగిరిరావు, కొల్లి సత్య నారాయణ, కొలుసు సాంబ శివరావు, మొవ్వా కృష్ణారావు, ఆలపాటి శ్రీనివాసరావు జలవనరుల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎమ్. మెర్సీ, పి.లక్ష్మీ ప్రసన్న, ఎస్.కె. రహీమ్, పి.గోపికృష్ణ, కె. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం బొబ్బిలి పట్టణంలోని సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో రాష్ట్ర హెూమం మంత్రి వంగలపూడి అనిత, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, ఎమ్మెల్యే బేబినాయన పట్టణంలోని 17 వ వార్డులో నిర్వహించిన సుపరి పాలన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, ఎమ్మెల్యే బేబినాయన ఇంటింటికి వెళ్లి తొలి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను, తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమల తీరును అలాగే తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు అందించిన కొన్ని సంక్షేమ పథకాలను వివరించి, సుపరిపాలన తొలి అడుగు కరపత్రాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ బర్లి శ్రీదేవి, కింతలి బంగార్రాజు,నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కైకలూరు లో సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం

కైకలూరు ఎల్లో సింగం ప్రతినిధి :

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొన్న కో-క్లస్టర్ - 5 కన్వీనర్ పి.రాధకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, 112 వ బూత్ కన్వీనర్ దైతగుంజ రామస్వామి,పెచ్చెటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో టీవీ9 రిపోర్టర్ మృతి



సిరిసిల్లకు చెందిన టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మృతితో పత్రికా ప్రపంచం వికారానికి లోనైంది. కదిలించే కథనాలను రాసిన కలం కన్నీటి చుక్కలు రాల్చుతూ శాశ్వతంగా నిశ్చలమైంది.ఆయన మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి దిగజారింది. భార్య, ఇద్దరు చదువుకుంటున్న చిన్నారులు, ఒక బాబు ఉన్నారు. సొంత ఇల్లు లేదు. సొంత ఊళ్లో స్థిర నివాసం లేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన %జూతీుయిుఃు% గారి మృతదేహాన్ని బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఆయన తల్లి విలపిస్తూ చెప్పిన మాటలు ప్రతి మనిషి గుండెను తాకక మానదు

'కొడుకా... ఒక్క రూపాయి సంపాదించుకోలేదు. పూలదండలు సంపాదించుకుంటున్నావా? నీ పిల్లల బతుకు ఏం కావాలి?

నీకు మాకు అగ్గి పెడుతామనుకుంటే... నీకు మేము అగ్గిపెట్టినట్టయింది..."ఇది వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు. ఇది పత్రికా వృత్తిలోని అసంతృప్తి, అవమానం,

అనిశ్చితికి చిహ్నం. జైకొట్టిన జనాలు సోషల్ మీడియాల్లో నాలుగు పోస్టులు వేసి మరిచిపోతున్నారు. ప్రభుత్వం, యాజమాన్యాలు, మీడియా సంస్థలు %-% ఎవ్వరూ ఈ బాధ్యతను తీసుకోవడంలేదు.

పత్రికా రంగంలోని వేలాది మంది జర్నలిస్టులు నెలకు జీతం లేకుండా, భరోసా లేకుండా, గౌరవం లేని పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. ఇప్పుడు ఆత్మపరిశీలన చేయాల్సిన సమయం వచ్చింది.

పత్రికా రంగంలో ఉండాలనుకునే ప్రతి జర్నలిస్టు తన కుటుంబ భద్రత, జీవన స్థిరత గురించి ఆలోచించాలి. అవసరమైతే ఇతర ఉపాధి మార్గాలు అన్వేషించాలి. ఈ వృత్తి తిండి పెడుతుందా? భరోసా ఇస్తుందా? అన్న ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పుకోవాలి.

మాకు మీడియా మిత్రుడి మృతి శోకం. కానీ మరొక కుటుంబం రోడ్డున పడకూడదు. ప్రతి జర్నలిస్టు కుటుంబం గౌరవంగా, భద్రతగా జీవించాలి. అదే నిజమైన నివాళి.